TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్    సంపుటి :01    సంచిక : 137    గురువారం 09-01-2025    పేజీలు :06    వేల : 05/-

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## - స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

## -త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

## - జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 08 :** రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ %తీవఎఔశీ% ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి %జూఎ ఎబంబఎ% పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. %ఽస్త్ర తీవఎఔశీ% పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారులకు అధునాతన లాండ్రీలు

### మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 08 :** మినిస్టర్ క్వార్టర్స్ బంజారాహిల్స్ లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ని వెనుకబడి తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో రజక వృత్తిదారుల యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నదని హామీ ఇచ్చారు. అదేవిధంగా మండల,పట్టణ ప్రాంతాలలో ఆధునాతన లాండ్రీలు రజక వృత్తిదారులకు ఏర్పాటు చేసి అందిస్తామని మంత్రి గారు తెలిపారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మంత్రిగారి దృష్టికి రజకుల సమస్యలను వివరించారు, ఉచిత విద్యుత్తు పథకం బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని,విద్యుత్ అధికారుల యొక్క వేధింపులను ఆపాలని ఈ సందర్భంగా తెలిపారు. దీనితోపాటు, రాబోయే బడ్జెట్లో రజకవృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రజక వృత్తి ఆధునీకరణ ఉపాధి కల్పనకై రజక ఫెడరేషన్ ద్వారా సంక్షేమ పథకాలను రూపొందించి వృత్తిదారులని ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి మల్లేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు పరిరక్షణ సమితి

## ఎలక్షన్ వాచ్ కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 08 :** సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ 2025 సంవత్సరం క్యాలెండర్ ను రాష్ట్ర రహదారులు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. బుధవారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరజ్ ను అభినందించారు. డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ 2009 లో ప్రారంభమైన సమాచార హక్కు పరిరక్షణ సమితి సమాచార హక్కు చట్టంపై, సామాజిక అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నదని చెప్పారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి తో పాటు ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా సదస్సులు, ర్యాలీలు, సభలు, సమావేశాలు, చర్చలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాచార హక్కు చట్టం పై, ఎన్నికలపై, సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న తాము ఈ యేడాది కూడా విరివిగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కార్యకర్తలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి సెక్రటరీ జనరల్, విశ్రాంత ఐఏఎస్ అధికారి డా. పి. ధర్మరాజు, హైకోర్టు న్యాయవాది లుక్మాన్ అలి, మెట్టు మధు, కలవాల హరికృష్ణ, గండెల నాగార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది మంది జీవితాలతో ముడిపడిన శాఖలు

## గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 08 :** గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు రాష్ట్రంలో కోట్లాదిమంది జీవితాలతో ముడిపడి ఉన్నాయి. ఈ శాఖల ద్వారా మెరుగైన సేవలు రాష్ట్ర ప్రజలకు అందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి సీతక్క అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో ఈ శాఖలకు సంబంధించి వారు పలు అంశాలను చర్చించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నతనంలోనే మంచి పోషక ఆహారాన్ని అందించడం ద్వారా వారికి ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదించే అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వారిపై పెట్టే పెట్టుబడి రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. జువైనల్ హోమ్స్ లోని పిల్లల మానసిక పరిపక్వతకు క్రీడలు దోహదం చేస్తాయి, ఇందుకుగాను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నుంచి స్పోర్ట్స్ కిడ్స్ అందిస్తామని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు తెలిపారు. స్పోర్ట్స్ కిట్స్ అందజేయాల్సిందిగా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డికి సమావేశం నుంచి సూచించారు. శిశు విహార్ లో ప్రస్తుతం ఉన్న శిశువుల సంఖ్య వారికి అందుతున్న సౌకర్యాలు, వైద్య



సహాయం తదితర అంశాలపై మంత్రులు సమ్మె అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న మహిళా ప్రాంగణాల పరిస్థితి పైన డిప్యూటీ సీఎం, మంత్రి సీతక్క ఆరా తీశారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నట్టు అధికారులు తెలియజేయడంతో వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు పెద్ద వ్యాపారాలకు పనికొచ్చే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. దివ్యాంగులకు స్వల్పకాలిక శిక్షణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ ల సేవలను ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ కూడళ్ళలో వినియోగిస్తున్నారు, ఈ ప్రయోగం విజయవంతం అయితే మండల కేంద్రాల్లోనూ ట్రాన్స్ జెండర్ ల సేవలు వినియోగిస్తామని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. దీంతోపాటు ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ సెంటర్లు దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అందుబాటులో ఉన్నాయని మంత్రులు వివరించారు. కేంద్ర సౌజన్యంతో కొనసాగుతున్న పథకాలు, నిధుల విడుదల, భవిష్యత్తులో ఈ పథకాలకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటి వరకు జరిగింది ఒక లెక్కా ..

## ఇకపై జరిగేది మరో లెక్కా

**అమరావతి (మన వెలుగు) జనవరి 08 :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తల పట్ల కొంత నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జరిగింది ఒక లెక్కా ..ఇకపై జరిగేది మరో లెక్కా అంటూ కార్యకర్తల్లో ధైర్యం నింపారు. జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని పేర్కొన్నారు.ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక ప్రజా ప్రతినిధులతో వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటన చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి వారంలో మూడు రోజులు ఒక పార్లమెంటులో విడిది చేసి, ప్రతీ రోజు రెండు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలను కలుసుకుంటానని స్పష్టం చేశారు.మండల స్థాయి నుంచి బూత్ కమిటీల వరకు పార్టీ బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే ప్రజావ్యతిరేకతను మూట గట్టుకుందని ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలను గాలికి వదిలేశారని



విమర్శించారు.చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. రాజకీయాల్లో ఉండే నాయకులకు విశ్వసనీయత, వ్యక్తిత్వం ఉండాలని అలాంటి వారికే విలువ ఉంటుందని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామో క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ నెలలో ప్రజలకు నేరుగా బటన్ ద్వారా నిధులు విడుదల చేసి ఆదుకున్నామని వెల్లడించారు.

# ఇంటర్ ఫస్టియర్‌లో ఇక మీద పరీక్షలు ఉండవు

## ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

**అమరావతి (మన వెలుగు) జనవరి 08 :** ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ఫస్టియర్‌లో ఇక మీద పరీక్షలు ఉండవని ప్రకటించింది. వచ్చే ఏడాది నుంచి ఏపీలో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలను తొలగించనున్నట్లు బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు.బోర్డు కేవలం సెకండియర్ పరీక్షలను మాత్రమే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. 2025-26 ఇంటర్ ఫస్టియర్‌లో ఎన్‌సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. దీంతో నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులపై ఒత్తిడి తొలగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.



## 13 ఏళ్ల తరువాత తొలిసారిగా

ఖతార్ నుంచి సిరియాకు విమానం అంతర్యుద్ధంతో సంక్షోభం తలెత్తిన సిరియాలో పరిస్థితులు క్రమంగా కుదుటపడుతున్నాయి. అంతర్జాతీయ విమానసర్వీసులు మళ్లీ ప్రారంభమవుతున్నాయి. తిరుగుబాటుదారుల దాడులతో అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచి పారిపోయిన తరువాత ఖైదా అనుబంధ సంస్థ హయాత్ తహరీర్ అల్ షమ్ సిరియాను అధీనం లోకి తెచ్చుకుంది. ఈ క్రమంలో దేశం లోని అన్ని విమానాశ్రయాలు మూసివేశారు. తరువాత కొన్ని రోజులకు దేశీయ విమానాలకు మాత్రమే అనుమతించారు. ఇప్పుడు తొలిసారి ఓ అంతర్జాతీయ విమానం సిరియాలో ల్యాండ్ అయింది. ఖతార్ ఎయిర్‌లైన్స్ కు చెందిన విమానం డమాస్కస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఖతార్ నుంచి ఓ విమానం సిరియాకు వెళ్లడం గత 13 ఏళ్లలో ఇదే తొలిసారి. మరోవైపు సిరియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం 145 మంది ప్రయాణికులతో డమాస్కస్ నుంచి యూఏఈ రాజధాని షార్జాకు పయనమైంది. వారానికి మూడు రోజుల వంతున సిరియాకు విమానాలు నడపనున్నట్టు ఇటీవల ఖతార్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది.


# సింగరేణికి స్పెషల్ క్యాంపెన్




**సింగరేణి (మన వెలుగు) జనవరి 08 :** పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను పరిశుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పెషల్ క్యాంపెన్ 4. 0 లో ఎక్కువ ప్రాంతాలను పరిశుభ్ర పరిచిన (మ్యాగ్జిమమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్ ) విభాగంలో అవార్డు వరించింది. ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతన్ శివిర్ లో భాగంగా మంగళవారం రాత్రి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ఈ అవార్డును స్వీకరించారు.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోలిండియా, అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్ సంస్థల్లో గత ఏడాది అక్టోబరు 2వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 చోట్ల పరిసరాలను పరిశుభ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. అయితే 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం విశేషం. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను శుభ్ర పరచిన విభాగంలో ఈ పురస్కారం లభించింది. సింగరేణి చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమానికి గుర్తింపు లభించడంపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవసరమో.. ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత అంతే అవసరమన్నారు. సింగరేణి పరిశుభ్రతకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు రూపేందర్ బ్రార్, విస్మితా తేజ్, సింగరేణి జీఎం బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల రాష్ట్ర పర్యటనకు

## విశాఖ చేరుకున్న ప్రధాని మోదీ



**అమరావతి (మన వెలుగు) జనవరి 08 :** ప్రధాని నరేంద్ర మోదీ విశాఖపట్నంకు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బుధవారం సాయంత్రం రెండు రోజుల రాష్ట్రాల పర్యటన సందర్భంగా తొలిరోజు విశాఖలో అడుగుపెట్టిన ప్రధానికి ఏపీ గవర్నర్ నజీర్ అహ్మద్ , ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.రాష్ట్రంలో సుమారు రెండు లక్షల కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం రెండు కిలోమీటర్ల పాటు నిర్వహించనున్న రోడ్ షోలో ముగ్గురు నాయకులు పాల్గొననున్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సభకు మూడు లక్షల మంది ప్రజలు హాజరవుతారని కూటమి నాయకులు ఇది వరకే ప్రకటించి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.ప్రధాని రాక సందర్భంగా విశాఖను తమ ఆధీనంలోకి తీసుకున్న భద్రత బలగాలు పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. ముఖ్యంగా రెండు కిలో మీటర్ల పరిధిలో నో డ్రోన్స్ ఫ్లై జోన్‌గా ప్రకటించారు. 35 మంది ఐపీఎస్ అధికారుల పర్యవేక్షణలో మూడు వేల మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## క్రీడాభివృద్ధికి సహకరిస్తా..

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 08 :** ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభ పరిణామమని తెలిపారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా గోపీచంద్ పేర్కొన్నారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# అమెరికాలో కార్చిచ్చు

**న్యూయార్క్:** అమెరికాలోని లాస్ ఎంజెల్స్‌లో కార్చిచ్చు చెలరేగింది. గాలులు ఎక్కువగా వీస్తుండడంతో వేలాది ఎకరాలు ఇళ్లు, చెట్లు అగ్నికి బూడిదలాగా మారాయి. ది పాలిసాడ్స్ ప్రాంతంలో అగ్ని కీలలు ఎగిసి పడుతుండడంతో వేలాది ల్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. 3000 ఎకరాలలో సంపన్న వర్గాలు నివసించే విలాసవంతమైన భవనాలు భూడిదలా మారాయి. భద్రతా సిబ్బంది 30,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాలా మంది తన సామాగ్రి, వాహనాలకు అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. ప్రజలు రోడ్లపైకి రావడంతో లాస్ ఎంజెల్స్ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. గాలులు గంటకు వంద కిలో మీటర్ల వేగంతో వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. కార్చిచ్చుపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్పందించారు. కార్చిచ్చు ఇళ్లు కోల్పోయిన వారికి అన్ని రకాలు సహాయలు చేస్తున్నామన్నారు. స్థానిక అధికారులతో శ్వేతసౌధం అధికారులు అప్‌డేట్లు తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలు ముమ్మరం చేశామన్నారు. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని జోబైడెన్ పేర్కొన్నారు. 13000 ఇళ్లకు కార్చిచు అంటుకుందని కాలిఫోర్నియా గవర్నర్ న్యూసమ్ మీడియాకు తెలిపారు. మరి కొన్ని చోట్లు కార్చిచ్చు వెలువడే అవకాశం ఉందన్నారు. శాన్ ఫెర్నాండో, బెవర్లీ హిల్స్, హాలీవుడ్ హిల్స్ ప్రాంతాలలో కార్చిచ్చు వ్యాపించినే అవకాశం ఉన్నట్టు సమాచారం. అగ్నిమాపక సిబ్బందితో పాటు ఎయిర్స్ ఫోర్స్ విమానాల సహాయంతో మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. హాలీవుడ్ స్టార్స్ హెడీ మోంటాగ్, రీస్ విథర్స్పూన్ ప్రాట్, టామ్ హాంక్స్ తదితరుల నటుల ఇండ్లు కాలిపోయాయని స్థానిక మీడియా వెల్లడించారు.



# బొగ్గుగని నుండి ఒక మృతదేహం వెలికితీత

అస్సాంలోని బొగ్గుగనిలో చిక్కుకున్న తొమ్మిది మంది కార్మికుల్లో ఒకరి మృతదేహాన్ని ఆర్మీ వెలికితీసినట్లు బుధవారం అధికారులు తెలిపారు. గనిలోపల డైవర్లు ఒక మృతదేహాన్ని కనుగొన్నారని, అయితే గుర్తింపు ఇంకా నిర్ధారించలేదని అన్నారు. అస్సాంలోని దిమా హసో జిల్లాలో అనుమతులు లేని ఒక బొగ్గు గనిలో సోమవారం జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మరణించగా, పది మంది గనిలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఉమ్రాంగ్సోలోని 300 అడుగుల లోతులో ఉన్న ఈ బగ్గుగనిలోకి అకస్మాత్తుగా వరదనీరు చేరడంతో ప్రమాదం జరిగింది. చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు నేవీ, సైన్యం, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది తమ ప్రయత్నాలను ముమ్మరం చేసింది.



# రమేష్ బిదురిని బిజెపి ఎన్నికల నుంచి తప్పించనుందా..?

**న్యూఢిల్లీ :** ఢిల్లీ సిఎం అతిషి, కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రాపై బిజెపి నేత రమేష్ బిదురి ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో బిదూరిపై బిజెపి క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి బిదురినీ ఎన్నికల నుంచి తప్పించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ పోటీ చేసినా ఢిల్లీ సిఎం అతిషి పోటీ చేస్తున్న కల్కాజీ నియోజకవర్గం నుంచి కాకుండా.. వేరే నియోజకవర్గంలో పోటీకి నిలబెట్టేందుకు ఆ పార్టీ యోచిస్తోందని సమాచారం. అతిషిపై పోటీగా మహిళా అభ్యర్థిని పోటీగా నిలిపేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని.. ఈ మేరకు ఇప్పటికే ప్రకటించిన రమేష్ బిదూరితోనూ ఆ పార్టీ సీనియర్ నేతలు చర్చలు జరుపుతున్నారని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, గుజ్జర్ సామాజికవర్గపు బలమైన నేతగా రమేష్ బిదురికి పేరుంది. గతంలో ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా పనిచేశారు.



# విసిల నియామక నిబంధనల్లో మార్పులు

**న్యూఢిల్లీ :** దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ముసాయిదా మార్గదర్శకాలు విడుదల చేసింది. వీటి ప్రకారం పరిశ్రమకు చెందిన నిపుణులను, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న సీనియర్ ప్రొఫెషనల్స్‌ను నేరుగా విసిలుగా నియమించుకునే అవకాశం లభిస్తుంది. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమితులు కావాలంటే ప్రొఫెసర్‌గా లేదా ప్రముఖ పరిశోధనలో లేదా అకడమిక్ అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో కనీసం పది సంవత్సరాల పాటు పని చేసి ఉండాలి. అయితే ఇప్పుడు తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం పరిశ్రమలో, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో, ప్రభుత్వ విధానాలలో లేదా కనీసం ప్రభుత్వ రంగ సంస్థలో కనీసం పది సంవత్సరాల సీనియర్ స్థాయి అనుభవం గడించి ఉంటే సరిపోతుంది. ముసాయిదా మార్గదర్శకాలను కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విడుదల చేశారు. యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామకానికి సంబంధించిన నిబంధనలకు కూడా ఆయన అందులో సవరణలు ప్రతిపాదించారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు ఏ సబ్జెక్టులో పొందినప్పటికీ యుజిసి-నెట్‌లో మంచి పనితీరు కనబరచిన సబ్జెక్టులో అధ్యాపకులుగా నియమితులు కావడానికి అర్హత పొందుతారు. దీనిపై యుజిసి ఛైర్మన్ ప్రొఫెసర్ మామిడాల జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఇది చాలా ముఖ్యమైన వెసులుబాటు అని చెప్పారు. సూచనల కోసం నూతన మార్గదర్శకాలను యుజిసి వెబ్‌సైటులో ఉంచారు. కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ లేదా ఎంటెక్ ఉత్తీర్ణులైన వారిని యుజిసి-నెట్‌లో అర్హత సాధించకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నేరుగా నియమించుకోవచ్చు. ఏ సబ్జెక్టులో అయితే అధిక విద్యార్హత కలిగి ఉంటారో ఆ సబ్జెక్టునే బోధించే వెసులుబాటు కూడా ఉంటుంది. అంటే మాథమెటిక్స్‌లో బ్యాచిలర్, ఫిజిక్స్‌లో మాస్టర్ డిగ్రీలు ఉండి కెమిస్ట్రీలో పిహెచ్‌డి చేసి ఉంటే కెమిస్ట్రీలోనే బోధించవచ్చు. దీనివల్ల వివిధ నేపథ్యాల నుండి వచ్చిన వారిని ఎంపిక చేసుకునే అవకాశం లభిస్తుందని జగదీష్ కుమార్ తెలిపారు. కాగా నూతన మార్గదర్శకాలు కేంద్ర, రాష్ట్ర, ప్రయివేటు, డీమ్డ్ యూనివర్సిటీలకు వర్తిస్తాయి.




# 13 ఏళ్ల తరువాత తొలిసారిగా ఖతార్ నుంచి సిరియాకు విమానం

అంతర్యుద్ధంతో సంక్షోభం తలెత్తిన సిరియాలో పరిస్థితులు క్రమంగా కుదుటపడుతున్నాయి. అంతర్జాతీయ విమానసర్వీసులు మళ్లీ ప్రారంభమవుతున్నాయి. తిరుగుబాటుదారుల దాడులతో అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచి పారిపోయిన తరువాత ఖైదా అనుబంధ సంస్థ హయాత్ తహరీర్ అల్ షమ్ సిరియాను అధీనం లోకి తెచ్చుకుంది. ఈ క్రమంలో దేశం లోని అన్ని విమానాశ్రయాలు మూసివేశారు. తరువాత కొన్ని రోజులకు దేశీయ విమానాలకు మాత్రమే అనుమతించారు. ఇప్పుడు తొలిసారి ఓ అంతర్జాతీయ విమానం సిరియాలో ల్యాండ్ అయింది. ఖతార్ ఎయిర్‌లైన్స్ కు చెందిన విమానం డమాస్కస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఖతార్ నుంచి ఓ విమానం సిరియాకు వెళ్లడం గత 13 ఏళ్లలో ఇదే తొలిసారి. మరోవైపు సిరియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం 145 మంది ప్రయాణికులతో డమాస్కస్ నుంచి యూఏఈ రాజధాని షార్జాకు పయనమైంది. వారానికి మూడు రోజుల వంతున సిరియాకు విమానాలు నడపనున్నట్టు ఇటీవల ఖతార్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది.

# అంధకారంలో అమెరికా ప్రజానీకం

**వాషింగ్టన్ :** అమెరికాలో లక్షలాది మంది ప్రజానీకం అంధకారంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అతిపెద్ద మంచు తుపాను సెంట్రల్, తూర్పు అమెరికాను కమ్మేయడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అత్యంత శీతల గాలులు, భారీగా కురుస్తున్న హిమపాతంతో ప్రజలు వణికిపోతున్నారు. మంచు తుపాను సంబంధిత కారణాలతో ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. సోమవారం నాడు 2300కి పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. వేలాది విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మిస్సోరి నుండి వర్జీనియా వరకు దాదాపు రెండు లక్షలమంది ప్రజలు విద్యుత్ లేకుండా చీకట్లో మగ్గుతున్నారు. ఈ సంవత్సరంలో మొట్టమొదటిదైన ఈ మంచు తుపాను రాత్రికి తూర్పు దిశగా పశ్చిమ అట్లాంటిక్ ప్రాంతంలోకి పయనించనుంది. ఈ తుపాను ఉధృతి తగ్గినా మరికొన్ని రోజుల పాటు గడ్డ కట్టించే ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని భావిస్తున్నారు. కన్సాస్ సిటీ వంటి కొన్ని నగరాల్లో మైనస్‌ల్లోకి ఉష్ణోగ్రతలు వెళ్లిపోయాయి. అమెరికా గల్ఫ్ తీర ప్రాంతంలో ఈ సీజనులోనే అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. కాగా బాధిత ప్రాంతాలకు తక్షణమే సాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తోందని వైట్‌హౌస్ ప్రతినిధి చెప్పారు. మంచు తుపాను కారణంగా వాషింగ్టన్‌లో కార్యాలయాలు, స్కూళ్ళు మూతపడ్డాయి. కెంటకీ ప్రాంతంలో ప్రమాదకర స్థాయిలో మంచు కురుస్తుండడంతో హైవేలన్నీ మంచు దిబ్బలుగా మారిపోయాయి. సరస్సులన్నీ గడ్డ కట్టేసి మంచు మైదానాలుగా మారిపోయాయి. కెంటకీ, మిస్సోరి, వర్జీనియా, మేరీల్యాండ్, టెక్సాస్ సహా పలు రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితులను ప్రకటించారు. అత్యవసరమైతే తప్ప రోడ్లపైకి వెళ్ళవద్దని ప్రజలను కోరారు. వాతావరణ మార్పుల వల్ల ఇటువంటి విపరీతమైన వాతావరణ పరిస్థితులు రాన్రాను సర్వసాధారణమై పోతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# గంగానదిలో మట్టిని తవ్వడం పర్యావరణ నేరం

**లక్నో :** కుంభమేళా పేరుతో యుపి ప్రభుత్వం గంగానదిలో మట్టిని తవ్వి, అమ్ముకుంటోందని సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ బుధవారం దుయ్యబట్టారు. ఇది పర్యావరణ నేరమని మండిపడ్డారు. కుంభమేళా కోసం గంగానదిలో మట్టిని తవ్వుతున్న వార్తల ఫొటోలను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "నదులు తమ దారులను తామే సృష్టించుకుంటాయనడానికి చరిత్ర సాక్ష్యం. తమ ప్రవాహాన్ని కొనసాగించేందుకు నదులు సహజంగా, స్వయంగా మార్గాన్ని ఏర్పరుచుకుంటాయి. ఈ భౌగోళిక సత్యాన్ని అంగీకరించకుండా నదుల ప్రవాహాన్ని తారుమారు చేయడం పర్యావరణ నేరం" అని ఆ ఫోటోలకు జత చేశారు. మహాకుంభమేళా పేరుతో ప్రయాగ్‌రాజ్‌లో గంగానదిలో తవ్వకాలు చేపట్టడం వెనుక ఉద్దేశ్యం.. వారి సొంత వ్యక్తులకు కాంట్రాక్టులు అప్పగించి, అవినీతి ద్వారా డబ్బు సంపాదించేందుకేనని అన్నారు. నదుల ప్రవాహం ప్రకృతి సిద్ధంగా ఉండాలని, ఇష్టానుసారంగా మట్టిని తవ్వడం, ప్రవాహాన్ని మార్చడం సరికాదని అన్నారు. ఇది పర్యావరణ నేరం, అనుచిత చర్య అని అన్నారు. యుపిలో మహాకుంభమేళా జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనుంది.



# ఇస్రో నూతన ఛైర్మన్‌గా నారాయణన్

**బెంగళూరు :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నూతన ఛైర్మన్‌గా వి.నారాయణన్ కేంద్రం నియమించింది. ప్రస్తుత ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ పదవీ కాలం ముగిసిన తరువాత, అంటే ఈ నెల 14న నారాయణన్ బాధ్యతలు స్వీకరించనున్నారు. రెండేళ్లపాటు ఆయన ఈ పదవీలో ఉంటారు. వి. నారాయణన్ నియామకాన్ని క్యేబినెట్ నియామకాల కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. జనవరి 14 నుండి రెండేళ్ల పదవీకాలానికి లేదా తదుపరి ఆదేశాలు వచ్చేవరకు, ఏది ముందుగా వస్తే అప్పటివరకు ఆయన కొనసాగుతారని ఆ ప్రకటన పేర్కొంది. ఇస్రో ఛైర్మన్‌గా వ్యవహరించడంతో పాటు స్పేస్ కమిషన్ ఛైర్మన్‌గాను వ్యవహరిస్తారని తెలిపింది. నారాయణన్ ప్రస్తుతం వల్లమలలోని లిక్విడ్ ప్రోపల్షన్ సిస్టమ్ సెంటర్ (ఎల్‌పిఎస్‌సి) డైరక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భారత అంతరిక్ష రంగంలో నారాయణన్‌కు దాదాపు 40 ఏళ్ల అనుభవం ఉంది. అంతర్జాతీయంగా ఆంక్షలు ఉన్నప్పటికీ.. భారతదేశంలో క్రయోజెనిక్ ఇంజిన్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన మార్గదర్శకత్వంలో జిఎస్ఎల్‌వి ఎంకె 3లోని కీలక భాగమైన సి 25ను నిపుణుల బృందం విజయవంతంగా అభివృద్ధి చేసింది. ఐఐటి ఖరగ్‌పూర్ నుండి క్రయోజెనిక్ ఇంజినీరింగ్‌లో ఎంటెక్, ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి పూర్తి చేశారు. 1984లో ఇస్రోలో అడుగుపెట్టిన ఆయన వివిధ హోదాల్లో బాధ్యతలను చేపట్టారు. 2018లో లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్ (ఎల్‌పిఎస్‌సి)లో డైరెక్టర్‌గా నియమితులయ్యారు.



# ఉచితాలకు డబ్బులుంటాయి..

# న్యాయమూర్తుల జీతాలు, పెన్షన్ల కోసం ఉండవా..?



**న్యూఢిల్లీ :** ”న్యాయమూర్తులకు జీతాలు చెల్లించే విషయంలో ప్రభుత్వాలు ఆర్థిక పరిమితుల గురించి మాట్లాడతాయి” అని న్యాయమూర్తుల జీతాల కేసును విచారిస్తున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్య చేసింది. ఉచితాల పంపిణీ చేయడానికి ప్రభుత్వాల వద్ద డబ్బు ఉందని, కానీ న్యాయమూర్తుల జీతాలు, పెన్షన్లు చెల్లించడానికి కాదని పేర్కొంది. 'కొందరు రూ. 2100, మరికొందరు రూ. 2500 ఇస్తున్నట్టు మాట్లాడుతున్నారు' అని ఢిల్లీ ఎన్నికల్లో చేస్తున్న ప్రకటనలను కూడా ఎస్సీ బెంచ్ ప్రస్తావించింది. న్యాయమూర్తుల జీతం, పదవీ విరమణ ప్రయోజనాలపై అఖిల భారత న్యాయమూర్తుల సంఘం 2015లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. న్యాయమూర్తులకు సకాలంలో వేతనాలు అందడం లేదని, పదవీ విరమణ తర్వాత న్యాయమూర్తులు పొందే ప్రయోజనాలను కూడా అందకుండా చేస్తున్నారని తెలిపింది. న్యాయమూర్తులకు జీతాలు చెల్లించే విషయంలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభం గురించి మాట్లాడుతుందని, అయితే ఎన్నికలు వచ్చినప్పుడు లాడ్లీ బెహనా , ఇతర పథకాలను అమలు చేస్తామని ఎస్సీ బెంచ్ పేర్కొంది. ఢిల్లీలో చూస్తే ఇక్కడ కూడా పార్టీలు అధికారంలోకి వస్తే రూ.2100, రూ.2500 ఇస్తామని చెబుతున్నాయని ధర్మాసనం పేర్కొంది.

# మూడోసారి అధికారిక నివాసం నుంచి గెంటేశారు



**న్యూఢిల్లీ :** ముఖ్యమంత్రి అధికారిక నివాసాన్ని కేంద్రం లాక్కుందని ఢిల్లీ సిఎం అతిషీ ప్రకటించారు. ”ఢిల్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈ రోజు ప్రకటించారు. అంతకుముందు రాత్రి బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మూడు నెలల్లో రెండవసారి, నాకోసం కేటాయించిన అధికారిక నివాసం నుంచి నన్ను బయటకు నెట్టించింది. ఓ లేఖ ద్వారా సీఎం నివాసం కేటాయింపును రద్దు చేసింది. ప్రజాస్వామ్యయుతంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం నుంచి, ఎన్నుకున్న సీఎం నుంచి అధికారిక నివాసాన్ని బీజేపీ లాక్కుంది ” అతిశీ పేర్కొన్నారు. బీజేపీ తన పైన దాడిని కొనసాగిస్తూనే ఉందని, మూడు నెలల క్రితం తనను నివాసం నుంచి బయటకు పంపారని అన్నారు. తాను సీఎంగా ఎన్నికైన తర్వాత తనతో పాటు తన కుటుంబం రోడ్డున పడేలా చేశారని మండిపడ్డారు. తమ నివాసాలను లాక్కోవడం, తమను దుర్భాషలాడటం, కుటుంబసభ్యులను అవమానపరచడం ద్వారా తమను(ఆప్) అడ్డుకోవాలని బీజేపీ చూస్తోందని, కానీ తమను ఎవరూ అడ్డుకోలేరని ప్రజలకు చెప్పాలనుకుంటున్నానని అన్నారు.ఢిల్లీ ప్రజలపై బీజేపీకి శ్రద్ధ లేదని, కేవలం ఆప్ నేతలను అడ్డుకోవడమే కేంద్రం పని అని ఆప్ మంత్రి సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు.

# మహా యజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఆదిలాబాద్, (మన వెలుగు) జనవరి 08 : సంత్ సద్గురు నారాయణ్ బాబా యొక్క 29 వ మహాయజ్ఞ కార్యక్రమం తలమడుగు మండలంలోని పల్సి బి తండాలో ఈ నెల 12, 13, 14వ తేదీలలో నిర్వహించుకోవడం జరుగుతుందని బుధవారం పాయల్ బన్నీ అన్నారు. 12 వ తేదిన బాబా యొక్క పల్లకి ఊరేగింపు, పదవాలి భజన మండలి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, 13 వ తేదిన మహా యజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కినక సురేష్, ఏర్మ గోపాల్, వెట్టి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మణ్ గావ్ ఎత్తి పోతల పరిశీలించిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 08 :** గత పాలకుల నిర్లక్ష్యంతో కోట్ల నిధులు వృధా అయ్యాయి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించినందుకు ధన్యవాదాలు 6 వేల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా అప్పటి ప్రభుత్వం 80 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి బ్రహ్మణ్ గావ్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించినప్పటికీ, ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో ఎత్తిపోతల లిఫ్టింగ్ పరికరాలు దొంగతనానికి గురవ్వడం రైతంగానికి చుక్క నీరు అందలేదు. ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ శాసనసభ దృష్టికి తీసుకు రావడంతో మంత్రి ఉత్త కుమార్ రెడ్డి స్పందించారు. యుద్ధప్రాతిపాదికన ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేస్తామని చెప్పడంతో అందులో భాగంగానే ఎమ్మెల్యే రైతులతో కలిసి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. లిఫ్ట్ ప్రాంతంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, పంపింగ్ పనులకు సంబంధించిన పరికరాలు దొంగతనానికి గురయ్యాయి. ఈ సందర్భంగా ఏమేం సౌకర్యాలు కావాలో రైతులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను శాసనసభ దృష్టికి తీసుకురావడంతో ప్రభుత్వం తక్షణ సహాయంగా 6 కోట్ల రూపాయల నిధులు ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గన్నోరా, రువి, రువి తండా, బ్రహ్మణ్ గావ్, కిర్గుల్ కె, కిర్గుల్ బి. గ్రామాల్లో 6000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నర్సా గౌడ్, సుదర్శన్, సతీష్ రెడ్డి, తాటివార్ రమేష్, మాజీ ఎంపిటిసిలు దేవోజీ భూమేష్, లక్ష్మి నారాయణ, కిష్టారెడ్డి, రాజు, బాలాజీ, శేఖర్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ రాముకి రావలసిన వేతనం ఇప్పించిన రాష్ట్ర కార్మిక నాయకుడు



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జనవరి 08 :** పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా లో “మోనో తరిలం కంపెనీ”లో రాము అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను డ్రైవర్ గా పని చేయడం జరుగుతుంది... కొన్ని అనివార్య కారణాల వల్ల డ్రైవర్ గ రాము డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది... “మోనో తరిలం కంపెనీ” లో ఓనర్ హరిలాల్, సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం ఇవ్వకుండా డ్రైవర్ రాము ని ఇబ్బంది పెట్టరు... రావలసిన మొత్తం 60,000/- రూపాయల వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు డ్రైవర్ ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ రాము కు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన కంపెనీ దగ్గరికి వెళ్లి ఓనర్ హరిలాల్ తో మాట్లాడి రాము కి రావలసిన వేత్తనం గురించి మాట్లాడి రావలసిన రెండు నెలల వేతనం 60, వేల రూపాయలు.. డ్రైవర్ రాము కి ఇప్పించడం జరిగింది... డ్రైవర్ వి.జె రాము, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో... అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# లైంగికబాబా ఆశారాంకు బెయిల్



**న్యూఢిల్లీ:** లైంగికబాబా ఆశారాంకి.. సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరీ చేసింది. ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో మార్చి 31వ తేదీ వరకు ఆయనకు బెయిల్ ఇచ్చారు. మెడికల్ గ్రౌండ్స్ మీద 86 ఏండ్ల ఆశారాం బాపునకు బెయిల్ ఇస్తున్నట్టు కోర్టు తెలిపింది. జస్టిస్ ఎంఎం సుంద్రేశ్, జస్టిస్ రాజేశ్ బిందాల్‌తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను పాస్ చేసింది. ఆశారాం బాపు తరపున సీనియర్ న్యాయవాది దేవదత్త కమాత్ వాదించారు. ఆయనతో పాటు అడ్వకేట్లు రాజేశ్ గులాబ్ ఇనాందార్, శాశ్వత్ ఆనంద్ కూడా ఉన్నారు.ఆశారాం బాపు అసలు పేరు అసుమల్ సిరుమలాని హర్పలని. జోద్‌పూర్‌లోని అతన ఆశ్రమంలో ఓ టీనేజ్ అమ్మాయిపై లైంగికదాడికి పాల్పడిన ఘటనలో అతన్ని అరెస్టు చేశారు.జోద్‌పూర్ కేసులో బెయిల్ దొరికినా.. మరో అఘాయిత్యం కేసులో అతని పేరు ఉన్న కారణంగా ఇప్పుడే అతను జైలు విడిచి బయటకు రాలేరు. 2013లో గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఓ మహిళను కూడా లైంగికంగా వేధించినట్టు ఆశారాంపై ఆరోపణలు ఉన్నాయి.మార్చి 31వ తేదీ వరకు బెయిల్ మంజూరీ చేస్తున్నట్టు సుప్రీం ధర్మాసనం తెలిపింది. రిలీజైన తర్వాత ఆయన తన ఫాలోవర్లను కలుసుకోరాదు అని కోర్టు చెప్పింది.

# అదుపుతప్పి ఆటో బోల్తా

## పలువురికి తీవ్రగాయాలు



**ముధోల్ (మన వెలుగు) జనవరి 08 :** ముధోల్ మండల కేంద్రంలోని నయాబాదిలో బుధవారం అదుపుతప్పి ఆటో బోల్తా పడడంతో పలువురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ముధోల్ నుండి అబ్దుల్లాపూర్ కు నాట్లు వేసేందుకు కూలీలందరూ ఆటోలో వెళుతుండగా, నయాబాదిలో కుక్క ఆటోకు అడ్డురాగా అదుపుతప్పి బోల్తా పడింది.స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా, పది మంది బాధితులను బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరికి కాలు, మరొకరికి పక్కటెముకలు విరగినట్లు 108 సిబ్బంది తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్

## బిజెపి కార్యాలయం పై దాడి సరికాదు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 08 :** బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేయడం సరి కాదని, మేం చట్టానికి గౌరవిస్తామని తలుచుకుంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరినైనా విమర్శించే హక్కు ఉందని, చట్టపరంగా ముందుకు వెళ్లాలని అధికారం ఉంది కదా అని భౌతిక దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. మా బీజేవైఎం కార్యకర్తలు తలుచుకుంటే మీ దాడికి దీటుగా సమాధానం చెప్తారన్నారు. పోలీసులు అధికార పార్టీకి వంత పాడకుండా, కాంగ్రెస్ గుండాలపై నాన్ బేయిలేబుల్ కేసులు నమోదు చేయాలన్నారు . లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు.

# ఎమ్మెల్యే చేతులమీదుగా చెక్కుల పంపిణీ

**ముధోల్ (మన వెలుగు )జనవరి 08 :** ముధోల్ మండల కేంద్రంలోనీ క్యాంప్ ఆఫీస్ లో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు మాజీ జడ్పీటీసీ నర్సాగౌడ్, బీజేపీ మండల ప్రసిడెంట్ పోతన్న యాదవ్ ఎంపీటీసీ లక్ష్మి నారాయణ బ్రాహ్మణ్గావ్ బూత్ అధ్యక్షులు రాజుల రాజు, నాయకులు సతీష్ రెడ్డి, స్వరాజ్,ఏనుగూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నారాయణ పేట ప్రతినిధి (మన వెలుగు) జనవరి 08 :** నారాయణ పేట జిల్లా కొత్తపల్లి మండలం లోని పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,కోత్తపల్లి మండలం భూనిడ్ గ్రామానికి చెందిన మహిపాల్ గౌడ్ (బీఆర్ఎస్ )గత మూడు నాల్గు రోజుల క్రితం బైక్ ఆక్సిడెంట్ కి గురికావడం జరిగింది,విషయం తెలిసి మహబూబ్నగర్ లోని ఎస్.వి.ఎస్ హాస్పటల్ కి వెళ్లి మహిపాల్ గౌడ్ ను కలసి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి వారిని పరామర్శించారు.ఎక్కమేడ్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సప్ప గత నాల్గు రోజుల క్రితం అనారోగ్యం తో మృతిచెందారు ఎక్కమేడూ మాజీ సర్పంచ్ నర్సప్ప ఇంటిదగ్గర కు వెళ్లి వారి కుటుంబానికి భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో కొత్త పల్లి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓ నిండు జీవితాన్ని కాపాడిన గంగపుత్రులు



**బాసర (మన వెలుగు) జనవరి 08 :** నిర్మల్ జిల్లా బాసర గోదావరి నదిలో దూకేందుకు ఓ మహిళ ప్రయత్నించగా అక్కడే ఉన్న గంగపుత్రులు గమనించి ఆమెను కాపాడి నిండు జీవితాన్ని అందించారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం హూన్స గ్రామానికి చెందిన సోని అనే వివాహిత ఇంటి నుండి బయలుదేరి గోదావరి పుష్కర ఘాటు త్రాగునీటి లిఫ్ట్ ఇరిగేషన్ ట్యాంకు పైనుండి కిందికి దూకింది.అక్కడే ఉన్న గంగపుత్రులు సురేష్, ఓడ్డెన్న,రాజు,కృష్ణ,నరేష్ ఆత్మహత్యానికి ప్రయత్నించిన సోనిని కాపాడి పోలీసులకు అప్పచెప్పారు.ఈ మేరకు పోలీసులు గోదావరి నదికి చేరుకుని బాధితురాలి వివరాలను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు.ఏదేమైనా కుటుంబానికి దూరంగా ఉండి విలువైన జీవితాన్ని పోగొట్టుకోవడం మంచి పద్ధతి కాదని పోలీసులు ఆమెకు అవగాహన కల్పించారు.

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి




**ములుగు ప్రతినిధి( మన వెలుగు) జనవరి 08 :** బుదవారం కలెక్టరేట్ కార్యాలయంలో రవాణా శాఖ ఆద్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 01.1.2025 నుండి 31.1.2025 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు.ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణా పై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచిం చారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి డి. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, డి పి ఆర్ ఓ ఎం.డి. రఫిక్, ఎం వి ఐ వినోద్ రెడ్డి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

## బోసి హాస్టల్ లో వైద్య పరీక్షలు



**ముధోల్ (మన వెలుగు) జనవరి 08 :** తానూర్ మండలం బోసి గ్రామంలో గల బీసీ బాలుర హాస్టల్ లో డాక్టర్ కాశీనాథ్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ గౌరీ ఆదేశాల మేరకు డాక్టర్ నరేష్, డాక్టర్ శమీనా మరియు మహేష్ స్టాఫ్ నర్సులు సిబ్బంది పాల్గొని హాస్టల్లో గల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా మందులను అందజేసి వాతావరణం లో వచ్చే మార్పుల వల్ల కలిగే వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రతీ నెల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని విద్యార్థులు తమ చదువులపై దృష్టి పెట్టాలని,క్రమశిక్షణ గా మెదులుకోవాలని గురువులను పెద్దలను గౌరవిస్తూనే తమ కంటే చిన్న వారిని ప్రేమించాలని హాస్టల్ వార్డెన్ కవిత విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమం సుమన్ టీవీ వారి ఆధ్వర్యంలో జరిపినందుకు గాను విద్యార్థుల తల్లిదండ్రుల తరపున మరియు ఆమె తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## తల్లిదండ్రుల పోషన చూడకుంటే స్థిరాస్తి కన్నవారికి అప్పగిస్తాం

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 08 :** కన్న తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలు చూసుకొని పక్షంలో స్థిరాస్తి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని, జిల్లాలో సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామని ములుగు ఆర్డిఓ, డివిజనల్ మేజిస్ట్రేట్ అధికారి వెంకటేష్ తెలిపారు. వారసత్వ ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేసి కేసులను నమోదు చేస్తామని అన్నారు. గత నెల రెండో తేదీన ములుగు గ్రామానికి చెందిన ఇమ్మడి లక్ష్మి భర్త సమ్మయ్య కలసి తమకు గల వ్యవసాయ భూమిని తమ కుమారుడు ఇమ్మడి నాగరాజు, కోడలు ఇమ్మడి పద్మలు కలిసి ఏడు ఎకరాల 28 గుంటల భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకుని తమ పోషణను పట్టించుకోవడంతో పాటు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో తాము తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమం చట్టం 2007 సెక్షన్ 5 (1) క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని, ఇరుపక్షాల వారిని గత నెల 17న విచారణ జరపగా ఆస్తి తీసుకున్న విషయం తో పాటు తల్లిదండ్రుల పోషణ చూడటం లేదని విచారణలో తేలిందని అన్నారు. ఈ సందర్భంలో నాగరాజు అతని భార్య పద్మ కలిసి లక్ష్మీ కుటుంబానికి జీవన భృతి కోసం ప్రతి నెల 6000 రూపాయలు చెల్లిస్తామని లిఖితపూర్వకంగా అంగీకరించారని తెలిపారు. రానున్న రోజులలో ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోని పక్షంలో ఫిర్యాదు చేయాలని అన్నారు.

## పీఎం కుసుం పథకంపై అవగాహన సదస్సు



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 08 :** ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ, ఏటురునాగారం ఆదేశాల మేరకు డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఏటూరునాగారం ఆధ్వర్యంలో పీఎం కుసుం పథకం పై రైతులకు అవగాహన కల్పించాలని బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరం నందు పేసా మొబిలైజర్ లకి సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. దీనిలో భాగంగా ఈ సమావేశంలో 4 ఎకరాలు కలిగి రొఫ్ పట్టా లేదా రెవెన్యూ పట్టా కలిగి, సబ్ స్టేషన్ కి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములను 25 సంవత్సరాలకు లీజుకు తీసుకొని లీజుకు తీసుకున్నటువంటి భూమి ఎకరానికి సంవత్సరమునకు గాను 12500 రూపాయలు చెల్లించటం జరుగును అని తెలిపారు.ఆ యొక్క భూమిలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పటం జరుగుతుందని సూచించడం జరిగింది. ఈ విధంగా నెలకొల్పిన సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది.ఈ పథకం కు ఆసక్తి కలిగిన రొఫ్ లేదా రెవెన్యూ పట్టా కలిగినటువంటి రైతులు మరిన్ని వివరాల కోసం ఐటీడీఏ ఎటునాగారం కార్యాల యం నందు సంప్రదించగలరని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో పోచం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ఏటూరు నాగారం.రాజ్ కుమార్ ఏవో ఐటీడీఏ ఏటూరు నాగారం క్షేత్రయ్య, ఏటిడిఓ, భూపాలపల్లి జగదీశ్వర్ తహసీల్దార్ ఏటూరునాగారం సురేష్ బాబు ఐటిడిఎ ఏటూరు నాగారం అనిల్ డిప్యూటీ తాసిల్దార్, కొమరం ప్రభాకర్ పైసా జిల్లా కోఆర్డినేటర్,అశోక్ ఏ ఈ విద్యుత్ శాఖ, మరియు ములుగు, మహబూబాబాద్ జిల్లాల పెస మొబిలైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో విశ్వేశ్వర్ రావు శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేర్లింగంపల్లి (మన వెలుగు) జనవరి 08 :** శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ మాదాపూర్ లో గాంధీ శిల్ప బజార్ మేళ ను రీజినల్ డైరెక్టర్ , డెవలప్మెంట్ అఫ్ కమిషనేర్ హ్యాండీక్రాఫ్ట్స్ లక్ష్మణ్ రావు అట్కూరి, అడీషనల్ డైరెక్టర్ అపర్ణ,శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు ,జనరల్ మేనేజర్ నర్సింహులు మేళ ను ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలకి చెందిన హస్తకళా ఉత్పత్తుల తో సందర్శకులకు గురువారం నుండి అందుబాటులో ఉంటారు. నిర్మల విశ్వేశ్వర్ రావు శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. సనాతన నర్తన గీతం, పుష్పాంజలి, భజమానస, గీతం, చక్కని తల్లికి, రామ గీతం, తాండవ నృత్య కారి, తరంగం, మంగళం అంశాలను ప్రదర్శించారు. ఫోక్ పెయింటింగ్, బస్తర్ ఐరన్ క్రాఫ్ట్, జరి జర్దోసి, జ్యువలరీ, హ్యాండ్ ప్రింటెడ్ డ్రెస్ మెటీరియల్స్, చీరలు, టెర్రకోట, లేస్ వర్క్, బిద్రీ క్రాఫ్ట్, సీతల్ పట్టి , వెదురు బుట్టలు , సిల్వర్ ఫిలిగ్రి , చెక్క బొమ్మలు మరెన్నో హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి.

## మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల పంపిణీ




**శేరిలింగంపల్లి (మన వెలుగు) జనవరి 08 :** అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పల్లె మురళీ, శ్రీకాంత్, అరుణ్, ఎం. ఎ. నగర్ కాలనీ నుండి రాంబాబు కడుకుంట్ల, నాగార్జున కుతాడి, నరేష్ కుమార్ యాదవ్ వారి సహకారంతో రెండు రోజులుగా చందానగర్ లోని పి.జె.ఆర్ స్టేడియంలో చేపట్టిన తాండ్ర కుమార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం జనవరి 06.2025 న అట్టహాసంగా ప్రారంభించిన మంగళవారం నాడు 07 జనవరి 2025 ఫైనల్ మ్యాచ్ తో ముగిసింది. ఈ టోర్నమెంట్ లో 16 జట్లు పాల్గొనగా పవన్ 11 ఇలాపూర్ వారియర్స్ జట్లు ఫైనల్ కి చేరుకున్నాయి. ఫైనల్ లో పవన్ 11 జట్టు, ఐలాపూర్ వారియర్స్ జట్టుపై ఘనవిజయం సాధించింది. టోర్నమెంట్ విజేత లకి తాండ్ర రమేష్ చేతుల మీదుగా ట్రోఫీ మరియు 20,000/- నగదు బహుమతి , రన్నర్ టీమ్ కీ ట్రోఫీ మరియు 10,000/- నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.పి.ఐ.యు నాయకులు తుడుం అనిల్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, బాలు మహేందర్, నవీన్ నేత, రాజిరెడ్డి, రాఘవేంద్ర, నరసింహ, నరేష్ కుమార్ యాదవ్, సత్యరాజ్ అతిథులుగా పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్లలకు వరం కల్యాణ లక్ష్మి పథకం

**ముధోల్ (మన వెలుగు) జనవరి 08 :** పేదింటి ఆడపిల్లలకు వరం కళ్యాణ లక్ష్మి పథకం అని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని క్యాంప్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నదని వెల్లడించారు. ముధోల్ నియోజకవర్గంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అనంతరం మండలానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్, బిజేపి మండల అధ్యక్షుడు కోరిపోతన్న, నాయకులు నర్సాగౌడ్, ధర్మపురి సుదర్శన్, సతీష్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్, దత్తాద్రి, రాంచందర్, భూమేష్, శివరాం, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్య నైపుణ్యాల తోనే స్వయం ఉపాధి




**ముధోల్ (మన వెలుగు) జనవరి 08 :** జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురాం సోమవారం భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ద్వారా అందిస్తున్న వృత్తివిద్య కోర్సులలో చేరడం ద్వారా వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని చిన్న వయసులోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతారని కళాశాల విద్యార్థులకు సూచించారు. అంతేగాకుండా రానున్న పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుకృపా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, అధ్యాపకులు నరేష్ గౌడ్, హరిత, శ్రీదేవి, మనీషా, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్షం వల్ల బీరప్ప టెంపుల్ పనులు ఆగిపోయాయి



**ముధోల్ (మన వెలుగు) జనవరి 08 :** నర్సాపూర్ (జి) మండలంలోని గొల్లమడ గ్రామంలోని బీరప్ప టెంపుల్ కి గత ప్రభుత్వ హయాంలో నిధులు విడుదల చెయ్యడం జరగింది కని ఇప్పటివరకు టెండర్ కొరకు ఎవరు కూడా ముందుకు వస్తలేరు అని కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ నారాయణ్ రావు పటేల్ కి మర్యాదపూర్వకంగా కలిసి అన్ని మండలాలు అభివృద్ధి పరుస్తూ ముందుకు తీసుకెళుతున్నారు. మండలంలోని బీరప్ప టెంపుల్ కి టెండర్ కొరకు సహకరించాలని మాజీ ఎమ్మెల్యే ను కురుమ సంగం సభ్యులు కోరారు. కురుమ సంఘం సభ్యుల సమస్యపై మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా టెండర్ పనిని అతి త్వరలో పూర్తి చేస్తానని కురుమ సంఘం సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముత్యం రెడ్డి, లోకేశ్వరం మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ముధోల్ తాలూకా యూత్ అధ్యక్షులు మహ్మద్ షఫీ, కురుమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మేతరి లక్ష్మణ్, నవీన్, సలీం, ముధోల్ మండలం యూత్ అధ్యక్షులు దుడ్డ ప్రసాద్, శరత్ డో%శీ%గ్రే, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులోకి నయా స్కామ్



ఆర్డర్ చేయకుండా ఇంటికి వస్తువు వస్తే ఇక అంతే..! మీరు ఆన్ లైన్ లో ఎలాంటి ఆర్డర్ చేయకుండానే ఇంటికి పార్సిల్ వచ్చిందా. దానిలో రోల్డ్ గోల్డ్ ఆభరణాలు, గాడ్జెట్లు వంటి చౌక వస్తువులు ఉన్నాయా. అయితే జాగ్రత్తగా ఉండండి. అది స్కామర్లు పంపిన పార్సిల్ కావచ్చు. వాటిని తీసుకోవడం వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి నష్టం జరగదు. కానీ మీ పేరును ఉపయోగించి మరో ఖాతాదారుడికి నష్టం కలిగించడానికి స్కామర్లు ప్రయత్నిస్తారు. బ్రషింగ్ స్కామ్ అని పిలిచే ఈ మోసాన్ని అమెజాన్, అలీ ఎక్స్ ప్రెస్ వంటి ఆన్ లైన్ షాపింగ్ సైట్లలో కొందరు స్కామర్లు చేస్తున్నట్టు గుర్తించారు. ఖాతాదారుల నమ్మకాన్ని ఎర చూపి ఈ మోసానికి పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో ఆన్ లైన్ మార్కెట్ బాగా విస్తరించింది. వివిధ ఇ-కామర్స్ సైట్లలో షాపింగ్ చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు. నిత్య జీవితంలో ఉపయోగపడే అనేక వస్తువులు వీటిలో లభిస్తున్నాయి. వందల కొద్దీ ఉండే వస్తువులలో నచ్చిన దాన్ని కొనుగోలు చేయవచ్చు. మనం ఎంచుకున్న వస్తువు ఇంటి గుమ్మం ముగింటకే వచ్చి అందిస్తున్నారు. దీంతో ఇ-కామర్స్ మార్కెట్ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. సాధారణంగా ఇ-కామర్స్ సైట్ లో ఒక వస్తువును కొనుగోలు చేయాలనుకున్నప్పుడు దాని మీద వచ్చిన సమీక్ష (రివ్యూ)లను చదువుతాం. మనకన్నా ముందు ఆ వస్తువును కొనుగోలు చేసిన వారు వాటిని రాస్తారు. సమీక్షలో ఆ వస్తువు నాణ్యత, మన్నిక గురించి మంచిగా చెబితే వెంటనే కొనుగోలు చేస్తాం. ఈ నమ్మకాన్ని స్కామర్లు తమ వ్యాపారానికి పెట్టుబడిగా మలుచుకుంటున్నారు. బ్రషింగ్ స్కామ్ గా పిలిచే ఈ మోసం ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీనిలో భాగంగా స్కామర్లు ఇ-కామర్స్ ప్లాట్ ఫాంలలో నకిలీ ఖాతాలను రూపొందిస్తారు. కొందరి చిరునామా, ఫోన్ నంబర్లు తదితర వాటిని సేకరించి పెట్టుకుంటారు. వాటిని ఉపయోగించి వారి సొంత ఉత్పత్తుల కోసం ఆర్డర్లు చేస్తారు. తమ నాసిరకం ఉత్పత్తులు, నాణ్యత లేని ఎలక్ట్రానిక్ పరికరాలను గతంలో సేకరించిన చిరునామాలకు పంపిస్తారు. నిబంధనల ప్రకారం.. ఇ-కామర్స్ సంస్థ నుంచి ఆయా చిరునామాలకు వస్తువులు డెలివరీ అవుతాయి. అనంతరం స్కామర్లు తమ అసలు పని మొదలు పెడతారు. డెలివరీ తీసుకున్న వ్యక్తి పేరు మీద సమీక్షలు రాస్తారు. తమ నాసిరకం ఉత్పత్తుల గురించి గొప్పగా ప్రచారం చేస్తారు. ఆ సైట్ వస్తువుల గురించి వెతుకుతున్న కస్టమర్లు ఇలాంటి స్కామర్ల రివ్యూలను చదువుతారు. వాటిలో వస్తువుల నాణ్యత బాగుందని కితాబు ఇవ్వడంతో వాటిని కొనుగోలు చేస్తారు. బ్రషింగ్ స్కామ్ అనే పదం చైనీస్ ఇ-కామర్స్ నుంచి ఉద్భవించింది. దీని ద్వారా స్కామర్లు నకిలీ ఆర్డర్లు చేసి, తమ వస్తువులను మార్కెటింగ్ చేస్తారు. అతి చవకగా దొరికే వాటిని కొందరు వినియోగదారులకు పంపుతారు. అనంతరం వారి పేరును ఉపయోగించి, చ్లాలా మందిని మోసం చేస్తారు.

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 08 :** ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ, విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## భారత్‌లో రూ.25వేల కోట్ల పెట్టుబడులు

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడులను ప్రకటించింది. వచ్చే 2030 నాటికి 3 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.25వేల కోట్లు) పెట్టుబడులు పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సిఇఒ సత్య నాదేళ్ల వెల్లడించారు. మంగళవారం బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో నాదేళ్ల మాట్లాడుతూ.. దేశంలో క్లౌడ్, కృత్రిమ మేధ సామర్థ్యాలను విస్తరించడం, డేటా సెంటర్ల విస్తరణ కోసం ఈ మొత్తాన్ని వ్యయం చేయనున్నామని తెలిపారు. అదే విధంగా 2030 నాటికి కోటి మందికి కృత్రిమ మేధా (ఎఐ)పై శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఇది వరకు ఎప్పుడూ ఇంత పెద్ద మొత్తం పెట్టుబడులను ప్రకటించలేదని సమాచారం. ఎఐ భవిష్యత్ ఆవిష్కరణలలో కీలకంగా మారనుంది. ఈ క్రమంలోనే భారత్‌లో 3 బిలియన్ డాలర్ల పెట్టుబడికి సంతోషిస్తున్నామని నాదేళ్ల తెలిపారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్‌ను మరింత విస్తరించనున్నామన్నారు. వచ్చే 2030 నాటికి కోటి మందికి ఎఐలో శిక్షణ ఇవ్వడం ద్వారా.. ఎంతో మందికి ఉపాధిని కూడా కల్పించనున్నామన్నారు.

# అంబులెన్స్ లో మహిళా ప్రసవం



**మద్దూర్ (మన వెలుగు) జనవరి 08 :** అంబులెన్స్ లో మహిళా ప్రస్తావించిన ఘటన నారాయణపేట జిల్లా కొత్తపల్లి లో జరిగింది మండల పరిధిలోని వీరారం పెద్ద తండా కు చెందిన మనిషా భర్త భాస్కర్ నాయక్ ఇవాళ మధ్యాహ్నం పురిటి నొప్పులు రావడంతో మద్దూర్ ప్రభుత్వా ఆసుపత్రికి తీసుకోరాగ ఇక్కడి నుంచి జిల్లా ఆస్పత్రికి 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యంలో మగ బిడ్డకు జన్మనిచ్చింది ఈఎంటి తాజుద్దీన్ పైలట్ ఫయాజ్ ఖాన్ సకాలంలో తగిన చర్యలు తీసుకున్నారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వెల్లడించారు.

# ఘనంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ప్రమాణ స్వీకరం

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జనవరి 08 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్పల్లి మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో నీవహించిన శివరాత్రి యాదగిరి ప్రమాణ స్వీకారా మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తుమ్మల నాగేశ్వర్ రావు కుత్బుల్లాపూర్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి విచ్చేసి ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం తెలంగాణ రికనైజడ్ స్కూల్స్ మేనేజమెంట్ అసోసియేషన్ ( ట్రస్మా ) రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన శివరాత్రి యాదగిరినీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన శివరాత్రి యాదగిరి కృతజ్ఞతలు తెలియచేస్తూ ప్రైవేట్ స్కూల్ యునియన్ రాజకీయంగా నా ఎదుగుదలకు ముఖ్య పాత్ర పోసించారు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఎదురుకుంటున్న ప్రతి సమస్యలను కూడా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఇప్పుడు ఉన్న ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు మంచి విద్యతో పాటు ఆటలు అన్ని రంగాల్లో ప్రతిభవంతులుగా తీర్చిదింతున్ననందుకు చాలా గర్వాంగా ఉంది అని అన్నారు . ఈ సందర్భంగా శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసి నాకు నన్ను సన్మానించిన తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మేము ఎదురుకుంటున్న సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తా అనడం చాలా సంతోషకరం అలాగే నాపై నమ్మకం ఉంచి నన్ను ఏకగ్రీవంగా తెలంగాణ రికనైజడ్ స్కూల్స్ మేనేజమెంట్ అసోసియేషన్ ( ట్రస్మా ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకునందుకు నాకు చాలా సంతోషంగా ఉంది మీ నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా చూసుకుంటా మనకున్న సమస్యలపై పరిష్కరించే వరకు పోరాడతాను అని అన్నరు ఈ కార్యక్రమంలో ..వనజ అశోక్ ( రాష్ట్ర ఉపాధ్యక్షులు ) , జె నాగరాజు ( మేడ్చల్ ప్రెసిడెంట్ ), జి. అశోక్ ( జెనరల్ సెక్రటరీ ), పరశురామ్ గౌడ్ ( ట్రేజర్ ), శ్రీనివాస్ చారీ ( ప్రెసిడెంట్ ), నర్సిరెడ్డి , తిరుపతి రెడ్డి , శ్రీకాంత్ , కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాలుకొన్నారు..




# ఆటో ఎక్స్‌పోలో 40 కొత్త మోడళ్ల విడుదల



ఈ నెల మూడో వారంలో న్యూఢిల్లీలో జరగనున్న ఆటో ఎక్స్‌పో 2025లో 40 కొత్త వాహనాలు విడుదలయ్యే ఆస్కారం ఉన్నట్టు అధికార వర్గాలు తెలుపుతున్నాయి. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 పేరిట ఈ ప్రదర్శన ఈ నెల 17 నుంచి 22 వరకు జరగనుంది. ఈ ఎక్స్‌పోలో విడుదల చేస్తారనుకుంటున్న వాహనాల్లో ద్విచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలు, బస్సులు ఉన్నట్టు వారు చెబుతున్నారు. వీసాల సమస్య కారణంగా ఈ ఏడాది ఎక్స్‌పోలో భారీ సంఖ్యలో చైనా కంపెనీలు పాల్గొనే ఆస్కారం ఉండకపోవచ్చని వాణిజ్య, పరిశ్రమల శాఖ జాయింట్ సెక్రటరీ విమల్ ఆనంద్ చెప్పారు. గత ఏడాది ఎక్స్‌పో మొత్తం భారత్ మండపంలోనే జరిగిందని, కాని ఈ ఏడాది యశోభూమి, గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్‌లలో కూడా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ ఎక్స్‌పోకు అదనంగా బ్యాటరీ షో, టైర్ షో, ఎలక్ట్రానిక్స్ షో, కాంపోనెంట్స్ షో వంటివి కూడా జరుగుతాయని ఆయన చెప్పారు.